"మధురమైన పిల్లలూ - ఈ సమయంలో స్వయంగా భగవంతుడు మీ ఎదురుగా హాజరై చూస్తూ ఉన్నారు, వారు స్వర్గమనే కానుకను తీసుకువచ్చారు, కావున అపారమైన సంతోషంలో ఉండండి"

ప్రశ్న:- తండ్రి తమ పిల్లలకు ఎటువంటి దీవెనలు ఇస్తారు?

జవాబు:- పిల్లలను తమ సమానంగా జ్ఞాన సంపన్నులుగా తయారుచేయడము - ఇది వారి దీవెన. ఆ జ్ఞానం ఆధారంగా నరుని నుండి శ్రీ నారాయణునిగా అవుతారు. బాబా అంటారు, పిల్లలూ, నేను మీకు రాజయోగం యొక్క శిక్షణనిచ్చి రాజులకే రాజులుగా చేస్తాను. నేను తప్ప ఇంకెవ్వరూ ఇటువంటి దీవెనను ఇవ్వలేరు.

గీతము:- నన్ను హృదయానికి హత్తుకోండి...(ముఝే గలే సే లగా లో...)

ఓంశాంతి. ఇది ఈ సమయంలో బంధనాలలో ఉన్నవారి పిలుపు ఎందుకంటే మొత్తం ప్రపంచము ఉదాసీనంగా ఉంది. అందులోనూ గోపికలు చాలా ఉదాసీనంగా ఉన్నారు. మేము సహించలేకపోతున్నాము అని వారు పాడుతారు. భక్తిలో పిలుస్తూ ఉంటారు కానీ భగవంతుడు ఎవరు అన్నది వారికి తెలియదు. ఇక్కడ గోపికలకు తెలుసు కానీ బంధనంలో ఉన్నారు, దుఃఖితులుగా ఉన్నారు. తండ్రి తమను కంఠ హారంగా చేసుకోవాలి అని కోరుకుంటారు. శివుని రుద్ర మాల ప్రసిద్ధమైనది. కావున ఈ సమయంలో బ్రాహ్మణ-బ్రాహ్మణీలు, మేము శివబాబా కంఠంలో కూర్చబడి ఉండాలి అని కోరుకుంటారు ఎందుకంటే ఈ సమయంలో స్త్రీ-పురుషులు ఆసురీ కంఠ హారంగా ఉన్నారు. మేము ఇప్పుడు ఈశ్వరుని కంఠ హారంగా అవ్వాలని కుమార్తెలు కోరుకుంటారు. తప్పకుండా తండ్రి హాజరై ఉన్నప్పుడే అలా అంటారు. కోర్టులో ప్రతిజ్ఞ చేసేటప్పుడు ఈశ్వరుడు హాజరై ఉన్నట్లుగా భావిస్తూ నిజమే చెప్తాను అని అంటారు. పెద్ద-పెద్ద గవర్నమెంట్ మినిస్టర్లు కూడా ప్రతిజ్ఞ చేస్తారు. గీతను చేతిలోకి తీసుకుంటారు ఎందుకంటే అది భారత్ యొక్క ధర్మ శాస్త్రము. అయితే ఒక్క ఈశ్వరునిపై ప్రతిజ్ఞ చేస్తున్నారు, అందరూ ఈశ్వరులు కాదు, అందరి చేత ప్రతిజ్ఞ చేయిస్తారు. కనుక తప్పకుండా తండ్రి ఎప్పుడో హాజరై ఉండి ఉంటారు. ఈ సమయంలోనైతే లేరు. కేవలం మీ కోసం హాజరై ఉన్నారు, వారు పిల్లలైన మిమ్మల్ని చదివిస్తున్నారు. శివరాత్రిని కూడా జరుపుకుంటారు, తప్పకుండా వారు వచ్చి ఉంటారు! వారు ఎలా వచ్చారు, వచ్చి ఏం చేసారు? ఇది ఎవ్వరికీ తెలియదు. ఇంత పెద్ద సోమనాథ మందిరం ఉంది కానీ వారు ఏం చేసారు, ఇది తెలియదు ఎందుకంటే శివునికి బదులుగా శ్రీకృష్ణుని పేరును రాసేసారు. సంగమయుగాన్ని తీసేసి ద్వాపరమని రాసారు. పిల్లలైన మీకు తెలుసు, వారు నిరాకారుడు, వారికి మనుష్యులవంటి ఆకారము లేదు. ఇప్పుడు వారు మన ఎదురుగా కూర్చున్నారు. మీరు వారిని హాజరై ఉన్నట్లుగా చూస్తున్నారు. తప్పకుండా వారు జ్ఞాన సంపన్నులు, ఆనంద సాగరుడు. వారు జ్ఞానాన్ని ఇస్తారు, ఇదే వారిచ్చే ఆనందము. ఈ జ్ఞానం యొక్క ఆనందముతో మీరు నరుని నుండి నారాయణునిగా అవుతారు. వారు బ్రహ్మ తనువు ద్వారా స్వయంగా చదివిస్తున్నారు. తండ్రి స్వయంగా అంటారు, ప్రియమైన పిల్లలూ, నేను మీకు రాజయోగాన్ని నేర్పించి రాజులకే రాజుగా చేస్తాను. శ్రీకృష్ణుడు ఇది నేర్పించలేరు. వారు స్వయం రాజులకే రాజుగా అయ్యారు. అక్కడ కేవలం ఒక శ్రీకృష్ణుడు లేక లక్ష్మీ-నారాయణులు మాత్రమే ఉండరు. మొత్తం సూర్యవంశమంతా ఉండేది. వారి రాజ్యాన్ని ఇప్పుడు మాయ లాక్కుంది. ఇప్పుడు నేను మళ్ళీ సమ్ముఖములోకి వచ్చాను. ఇప్పుడు బ్రాహ్మణులైన మీ సమ్ముఖములో హాజరై ఉన్నాను.

ఇప్పుడు తండ్రి ఇంతటి దూరదేశం నుండి వచ్చారంటే వారు తప్పకుండా ఏదో కానుకను తీసుకొచ్చి ఉంటారు. లౌకిక తండ్రి ఎప్పుడైతే వస్తారో, అప్పుడు వారు ఎన్ని కానుకలను తీసుకొస్తారు. వీరైతే అందరికీ తండ్రి, వీరిని అందరూ ఇంతగా తలచుకుంటారు. దూరదేశం నుండి వచ్చినప్పుడు వట్టి చేతులతోనేమైనా వస్తారా? తండ్రి అంటారు - నేను మీ కోసం కానుకను తీసుకొస్తాను, దీనిని మనుష్యులు ఎవరూ తీసుకురాలేరు. నేను స్వర్గాన్ని తీసుకొస్తాను. ఇది ఎంత పెద్ద కానుక. బాబా సాక్షాత్కారం కూడా చేయిస్తారు - అక్కడ ఎంత సుఖం ఉంటుంది. అంగ-అంగములోనూ సుగంధం ఉంటుంది. లక్ష్మీ-నారాయణుల అంగ-అంగములోనూ సుగంధం ఉంటుంది. ఈ తనువైతే పురుగులతో నిండి ఉంది. బాబా పురుగులను తీసుకుని భ్రమరములుగా తయారుచేస్తారు. ఇక్కడి శరీరాలు క్రిములతో నిండి ఉన్న రోగగ్రస్థమైన శరీరాలు. అక్కడి శరీరాలు ఎంత సుందరముగా ఉంటాయి. మందిరాలలో కూడా ఎంత సుందరమైన మూర్తులను తయారుచేస్తారు. ఈ సమయంలోని శరీరాలకు మరియు ఆ శరీరాలకు మధ్య ఎంత తేడా ఉంది. ఇది 5000

సంవత్సరాల విషయము, ఈ భారత్ ఇంద్రప్రస్థంగా ఉండేది, అక్కడ ఆత్మ పవిత్రంగా ఉండేది, అలాగే శరీరము పవిత్రంగా ఉండేది. బాబా మిమ్మల్ని రాతి పాత్ర నుండి బంగారు పాత్రగా తయారుచేస్తారు. తండ్రి మీకు పూర్తిగా సేవ చేసి ఎలా ఉన్నవారిని ఎలా తయారుచేస్తారు. తండ్రి పాత్ర కూడా ఎలా ఉంది, వారు మళ్ళీ టీచర్ మరియు సద్గురువు యొక్క పాత్రను కూడా అభినయిస్తారు. వారికి తండ్రి, టీచర్, గురువు ఎవరూ లేరు. ఈ లౌకిక తండ్రికైతే తండ్రి, టీచర్, గురువు తప్పకుండా ఉంటారు. శివబాబా అంటారు - నాకంటూ ఎవరూ లేరు. వారి కర్తవ్యము గురించి ఎవరికీ తెలియదు. ఎప్పటివరకైతే ఎవరికీ స్వర్గము గురించి తెలియదో, అప్పటివరకు తాము నరకములో ఉన్నారని ఎవరూ తెలుసుకోలేరు. గ్రంథ్ లో - భగవంతుడు మురికి పట్టిన వస్త్రాలను శుభ్రపరుస్తారు... అని చదువుతారు కానీ స్వయాన్ని ఆ విధంగా భావించరు. జ్ఞానాన్ని ఇచ్చి నల్లగా ఉన్నవారిని తెల్లగా చేసేందుకు తండ్రి వచ్చారు. ఈ సమయంలో మీరు జ్ఞాన సూర్యునిగా, జ్ఞాన చంద్రునిగా అవుతున్నారు. సన్యాసులు పవిత్ర ప్రవృత్తి మార్గాన్ని తయారుచేయలేరు, మేము మిమ్మల్ని రాజులకే రాజుగా తయారుచేస్తామని వారు చెప్పలేరు. వారు నివృత్తి మార్గానికి చెందినవారు. భయపడి ఇళ్ళు-వాకిళ్ళను వదిలి వెళ్ళిపోతారు, ఇక్కడ ఏ భయము లేదు. తండ్రి వద్దకు పిల్లలు వచ్చారు, వారంటారు - బాబా, మాలో శక్తి ఉంది. కలిసి ఉంటూ పవిత్రంగా ఉండగలము. ఎవరైనా కన్యకు దెబ్బలు పడుతుంటే, ఆ కన్యను బంధనం నుండి విడిపించి గంధర్వ వివాహం చేయవచ్చు, మేము కాలిపోయి మరణించము. జ్ఞాన ఖడ్గాన్ని మధ్యలో పెట్టుకుంటాము. ఇరువురము బ్రాహ్మణ-బ్రాహ్మణీలము, సోదర-సోదరీలము, కావున విషాన్ని ఎలా తాగగలము. శాస్త్రాలలో కూడా గంధర్వ వివాహం గురించి రాసి ఉంది. కానీ దీని అర్థాన్ని అర్థం చేసుకోరు. నారి నరకానికి ద్వారము వంటి వారు అని సన్యాసులు అంటారు. కలిసి ఉంటూ పవిత్రంగా ఉండేందుకు వారి వద్ద జ్ఞాన ఖడ్గమేమీ లేదు. మీరు వారికన్నా ధైర్యవంతులు, కామ చితిపై నుండి దించి జ్ఞాన చితిపై కూర్చుంటారు. కావున నల్లగా ఉన్నవారి నుండి తెల్లగా ఉన్నవారిగా అవుతారు. సన్యాసులైతే ఈ రోజుల్లో వివాహాలు కూడా చేయిస్తారు, చర్చీలలో కూడా వివాహాలు జరుగుతాయి. లేదంటే క్రైస్తును శిలువ పైకి ఎందుకు ఎక్కించారు? ఈ పవిత్రత కారణముగానే. పవిత్రంగా ఉండండి అని చెప్పేందుకు మీరు ఎవరు అని అన్నారు. ఆపదలైతే వస్తాయి. ఇక్కడ కూడా శివబాబాపై ఆపదలు రావు కానీ ఎవరిలోనైతే ప్రవేశిస్తారో, ఆ లాంగ్ బూట్ కు వస్తాయి. తన దారిన తాను పోతున్న బ్రాహ్మణుడు ఇరకాటములో పడ్డాడు... ఇది పాత చెప్పు కదా. నేను శ్రీకృష్ణుడిని అని మీరు ఏమైనా అంటారా. రాజయోగం నేర్చుకుని నరుని నుండి నారాయణునిగా అవుతాను, కానీ ఇప్పుడు అలా లేను అని అంటారు. అలాగే మేము నరుని నుండి నారాయణునిగా, నారి నుండి లక్ష్మిగా అవుతామని పిల్లలకు నిశ్చయం ఉంది. క్షత్రియులుగా అయ్యేందుకు మేము ఏమీ ఫెయిల్ అవ్వము. రాముడికి 33 కన్నా తక్కువ మార్కులు లభించాయి, కావుననే చంద్రవంశములోకి వెళ్ళిపోయారు. ఆ మాటకొస్తే సూర్యవంశీయులు కూడా చంద్రవంశములోకి వస్తారు. ఆ సమయంలో (సత్యయుగాంతములో) లక్ష్మీ-నారాయణులు, సీతా-రాములకు రాజ్యాన్ని ఇస్తారు, లక్ష్మీ-నారాయణులు కూడా పునర్జన్మలు తీసుకుంటూ-తీసుకుంటూ త్రేతాలోకి వస్తారు, ధనవంతుల కులంలో జన్మలు తీసుకుంటూ ఉంటారు. మళ్ళీ సీతా-రాములు అన్న పేరు కొనసాగుతూ వస్తుంది. లక్ష్మీ-నారాయణులు అన్న పేరు సమాప్తమైపోతుంది.

ఇప్పుడు ప్రశ్న అడుగుతున్నాను, స్వదర్శన చక్రము అంటే ఏమిటి? (ఒకరిద్దరిని అడిగారు) అవును, ఇది చక్రము. ఎలా దేవతల నుండి క్షత్రియులుగా, వైశ్యులుగా, శూద్రులుగా... అయి ఇప్పుడు బ్రాహ్మణ వర్ణములోకి వస్తారు... ఈ చక్రాన్ని ఎంతగా తిప్పుతారో అంతగా వికర్మలు వినాశనమవుతాయి, దీనితో రావణుని మెడ ఖండించబడుతుంది. పిల్లలైన మీకు అనంతమైన తండ్రి పట్ల అపారమైన ప్రేమ ఉంది. మీరంటారు కూడా, బాబా, మేము మీ నుండి విడిపోవడాన్ని సహించలేము. బంధనాలలో ఉండే కుమార్తెలు కూడా ఉన్నారు, తపిస్తూ ఉంటారు ఎందుకంటే మీరు తల్లి-తండ్రి... ఒకరేమో మాత జగదంబ, వారిని అందరూ గుర్తు చేస్తారు. కానీ జగదంబకు తండ్రి ఎవరు. బ్రహ్మ, సరస్వతికి తండ్రి అని ఎవ్వరికీ తెలియదు. ఈ సరస్వతినే మళ్ళీ లక్ష్మిగా అవుతారని పూజారులకు తెలియదు. మళ్ళీ 84 జన్మలు తీసుకుని వీరే సరస్వతిగా అవుతారు. ఈ జ్ఞానం ఈ బాబా వద్ద ఏమైనా ఉండేదా. వీరిలో జ్ఞానం ఉన్నట్లయితే తప్పకుండా ఎవరో గురువు నుండి లభించి ఉండాలి. అలాగైతే ఆ గురువు యొక్క మహిమను కూడా చేసేవారు. అప్పుడు ఆ గురువుకు శిష్యులు కూడా ఉంటారు, వారు కూడా చెప్తారు. కానీ బాబాకు సాకార గురువు ఎవరూ లేరు. తండ్రి అంటారు, నేను మీ తండ్రిని, టీచరును, గురువును, నేను ఈ పాత చెప్పులో కూర్చుని చదివిస్తాను. కావున వీరు మళ్ళీ తల్లి అయినట్లు, అందుకే వారిని తల్లి-తండ్రి అని అంటారు. నీవే తల్లివి, తండ్రివి అని ఏదైతే పాడుతారో, అది బ్రహ్మ, సరస్వతుల గురించి చెప్పలేము. బ్రహ్మ ఏమైనా వైకుంఠానికి రచయితనా. తండ్రి అయితే తండ్రే మరియు ఈ బ్రహ్మ మీ తల్లి. కలశం మొదట వీరికి (బ్రహ్మకు) లభిస్తుంది. కానీ సరస్వతి మహిమను పెంచేందుకు వారిని ముందు పెట్టారు. సరస్వతి పేరు గాడెస్ ఆఫ్ నాలెడ్జ్ అని ప్రసిద్ధి చెందింది. విద్వాంసుల మండలి వారు కూడా

సరస్వతి అన్న బిరుదును పెట్టుకుంటారు.

అచ్చా, బాబా అంటారు, ఎంత అర్థం చేయించినా ఇంకా ఎంత అని అర్థం చేయించాలి, మన్మనాభవ. కేవలం నన్ను స్మృతి చేయండి మరియు నా వారసత్వాన్ని స్మృతి చేయండి, అప్పుడు మీరు స్వర్గములోకి వెళ్ళిపోతారు. అక్కడ కూడా నంబరువారుగానే ఉంటారు కదా. సూర్యవంశీయులకు రాయల్ దాస-దాసీలు కూడా ఉంటారు. అలాగే ప్రజలకు కూడా దాస-దాసీలు ఉంటారు. చంద్రవంశీయులైన రాజా, రాణికు కూడా దాస-దాసీలు ఉంటారు. వారందరూ ఇక్కడే తయారవుతున్నారు. ఒకవేళ ఇప్పుడు మీ శరీరం వదిలిపోతే వెళ్ళి ఏమవుతారు అన్నది అడిగితే చెప్పగలరు. అచ్చా, ఏదైనా విషయం అర్థం కాకపోతే అడగవచ్చు. గుర్తుంచుకోండి, యోగం సరిగ్గా లేకపోతే ఆ సుఖము అనుభవమవ్వదు. శోక వాటికలో కూర్చొని ఉంటారు, స్వర్గము అశోక వాటిక. సీత అశోక వాటికలో కాదు, శోక వాటికలో ఉండేవారు. ఇప్పుడైతే అందరూ శోక వాటికలో కూర్చుని ఉన్నారు కదా. మనుష్యులకు, యుద్ధం జరిగితే ఏమవుతుందో తెలియదు అని చింత ఉంటుంది. యుద్ధం మొదలైతే స్వర్గ ద్వారాలు తెరుచుకుంటాయని మనం అంటాము.

అచ్చా - గుర్తుంచుకోండి, సత్యమైన హృదయాన్ని చూసి స్వామి సంతోషపడతారు. ఒకవేళ లోపల అసురత్వం ఉన్నట్లయితే విఘ్నాలు కలిగిస్తూ ఉంటారు. అప్పుడిక కఠినమైన శిక్షలు అనుభవిస్తారు. ద్రోహులకు ఎల్లప్పుడూ కఠినమైన శిక్షలే లభిస్తాయి, వీరు సుప్రీం జడ్జి కూడా. (శ్రీకృష్ణుని చిత్రాన్ని చూపిస్తూ) చూడండి, వీరిపై కూడా ఎన్ని కళంకాలు మోపారు. వీరు వస్త్రాలను దొంగిలించలేదు, అలాగే కంసుడిని, జరాసంధుడిని హతమార్చలేదు. వీరి (శ్రీకృష్ణుని) ముఖాన్ని నల్లగా చేసేసారు. అచ్చా.

బాప్ దాదా అయితే పిల్లలైన మీ సమ్ముఖములో హాజరై ఉన్నారు. మా నయనాల ఎదురుగా ఉన్నారని మీరు అంటారు. వారు పతిత బూటులోకి వచ్చారు. భగవంతుడు స్వయంగా అంటారు, నేను పతిత బూటులో ప్రవేశించాను, అప్పుడే పావనంగా అవుతారు. ఇప్పుడు ఇది బ్రహ్మ యొక్క రాత్రి, కావున బ్రహ్మ కూడా రాత్రి వేళలోనే ఉంటారు కదా. మళ్ళీ విష్ణువుగా అయినట్లయితే పగలు వచ్చేస్తుంది.అచ్చా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు ప్రియస్మృతులను ఇస్తున్నారు. దాదా అని అనండి లేక గుప్తమైన తల్లి అని అనండి. ఇది అద్భుతమైన రహస్యము. బాప్ దాదా మధురాతి-మధురమైన పిల్లలను నంబరువారు పురుషార్థానుసారము అని ఎందుకు అంటారు? ఎప్పుడైతే బాబా వలె సేవ చేస్తూ ఉంటారో, అప్పుడే బాబా ప్రేమిస్తారని మీకు తెలుసు. ఎవరు ఏ విధంగా సహాయం చేస్తారో, అలా వారు కూడా ప్రజల్లోకి వస్తారు కదా. ఇందులో కూడా నంబరువారు షావుకార ప్రజలు కూడా ఉంటారు కదా. అచ్చా. గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సత్యమైన సాహెబ్ ను సంతోషపరిచేందుకు చాలా-చాలా సత్యమైన హృదయము ఉంచుకోవాలి, ఎటువంటి విఘ్నము కలిగించకూడదు.

2. సుఖము యొక్క అనుభవం చేసుకునేందుకు మీ యోగమును సరిగ్గా ఉంచుకోవాలి. స్వదర్శన చక్రాన్ని తిప్పుతూ వికర్మలను భస్మం చేసుకోవాలి.

వరదానము:- అతీతమైన అవస్థలో స్థితులై ఉంటూ ప్రతి కార్యాన్ని చేసే సర్వుల మరియు పరమాత్మ ప్రేమకు అధికారీ భవ

తండ్రి అందరికీ అతీతముగా ఉంటారు మరియు అందరికీ ప్రియమైనవారు. అతీతత్వమే ప్రియంగా చేస్తుంది. ఎంతగా తమ దేహ భానం నుండి అతీతంగా అవుతూ ఉంటారో, అంతగా ప్రియంగా అవుతారు. మధ్య-మధ్యలో ఈ ప్రాక్టీస్ చేయండి, దేహంలో ప్రవేశించి కర్మ చేసాను మరియు ఇప్పుడిప్పుడే అతీతంగా అయ్యాను. ఇటువంటి అతీతమైన అవస్థలో స్థితులై ఉండడంతో కర్మ కూడా మంచిగా జరుగుతుంది మరియు తండ్రికి మరియు సర్వులకు ప్రియంగా కూడా అవుతారు. పరమాత్మ ప్రేమకు అధికారిగా అవ్వడము - ఇది ఎంత పెద్ద లాభము.

స్లోగన్:- శుభ భావనల స్టాక్ ఫుల్ గా ఉన్నట్లయితే వ్యర్థానికి ఫుల్ స్టాప్ పెట్టబడుతుంది.

మాతేశ్వరిగారి అమూల్యమైన మహావాక్యాలు

“ఆత్మ ఎప్పుడు పరమాత్ముని అంశము కాలేదు”

చాలామంది మనుష్యులు ఆత్మలమైన మేము పరమాత్ముని అంశము అని భావిస్తారు. ఇప్పుడు అంశము అని చిన్న భాగాన్ని అంటారు. ఒకవైపు అంటారు, పరమాత్మ అనాది మరియు అవినాశీ, మరి ఇటువంటి అవినాశీ పరమాత్మను ఒక చిన్న భాగంలోకి ఎలా తీసుకువస్తారు! ఇప్పుడు పరమాత్మ ఎలా ఖండితమవ్వగలరు, ఆత్మయే మృత్యువు లేనిది, అమరము, కనుక తప్పకుండా ఆత్మను సృష్టించినవారు అమరముగానే ఉంటారు. ఇలా అమరుడైన పరమాత్మను ఒక భాగంలోకి తీసుకురావడము అనగా పరమాత్మను కూడా వినాశీ అని అన్నట్లు కానీ ఆత్మలమైన మనము పరమాత్ముని సంతానము అని మనకు తెలుసు. కావున మనం వారి వంశస్థులమవుతాము అనగా పిల్లలు అయినట్లు. మళ్ళీ అంశముగా ఎలా అవ్వగలము? అందుకే పరమాత్ముని మహావాక్యాలు - పిల్లలూ, నేను స్వయం అమరుడిని, వెలిగే జ్యోతిని, నేను దీపాన్ని, ఎప్పుడూ ఆరిపోను, మిగిలిన మనుష్యాత్మలందరి దీపము వెలుగుతుంది కూడా మరియు ఆరిపోతుంది కూడా. వారందరినీ వెలిగించేది మళ్ళీ నేనే ఎందుకంటే లైట్ మరియు మైట్ ను ఇచ్చేది నేనే, ఇకపోతే ఇద్దైతే తప్పనిసరి, పరమాత్మనైన నా యొక్క లైట్ మరియు ఆత్మ యొక్క లైట్, రెండింటిలో వ్యత్యాసం తప్పకుండా ఉంది. ఎలాగైతే బల్బు ఉంటుంది, కొన్ని ఎక్కువ పవర్ ఉన్నవి ఉంటాయి, కొన్ని తక్కువ పవర్ ఉన్నవి ఉంటాయి, అలాగే ఆత్మలు కూడా కొన్ని ఎక్కువ శక్తి ఉన్నవి, కొన్ని తక్కువ శక్తి ఉన్నవి ఉంటాయి. ఇకపోతే, పరమాత్మ యొక్క శక్తి ఎవరి కన్నా తక్కువగా ఎక్కువగా అవ్వదు, అందుకే పరమాత్మ కోసం ఇలా అంటారు, వారు సర్వశక్తివంతుడు అనగా సర్వాత్మల కన్నా వారిలో ఎక్కువ శక్తి ఉంటుంది. వారే సృష్టి యొక్క అంతిమంలో వస్తారు. ఒకవేళ ఎవరైనా పరమాత్మ సృష్టి మధ్యలో వస్తారు అనగా ప్రతి యుగంలోనూ వస్తారు అని భావిస్తే పరమాత్మ మధ్యలో వచ్చినట్లు, అటువంటప్పుడు పరమాత్మ సర్వుల కన్నా శ్రేష్ఠమైనవారిగా ఎలా అయినట్లు. ఒకవేళ పరమాత్మ ప్రతి యుగంలోను వస్తారు అని ఎవరైనా అంటే, మరి పరమాత్మ ఘడియ-ఘడియ తమ శక్తిని ఉపయోగిస్తారని భావించాలా. ఇటువంటి సర్వశక్తివంతుని శక్తి అంతవరకే ఉంటుందా, ఒకవేళ మధ్యలోనే తన శక్తితో అందరికీ శక్తిని మరియు సద్గతిని ఇచ్చినట్లయితే మరి వారి శక్తి నిలిచి ఉండాలి, మళ్ళీ దుర్గతిని ఎందుకు పొందుతారు? కావున పరమాత్మ ప్రతి యుగంలోను రారు అనగా మధ్య-మధ్యలో రారు అని నిరూపణ అవుతుంది. వారు కల్పం యొక్క అంతిమ సమయంలో వస్తారు మరియు ఒకేసారి తమ శక్తితో సర్వులకు సద్గతినిస్తారు. పరమాత్మ ఇంత గొప్ప సేవను చేసారు కావుననే వారి స్మృతిచిహ్నంగా పెద్ద శివలింగాన్ని తయారుచేసారు మరియు ఇంతగా పూజిస్తారు, కావున తప్పకుండా పరమాత్మ సత్యము కూడా, చైతన్యము కూడా మరియు ఆనంద స్వరూపము కూడా. అచ్చా. ఓం శాంతి.